# చీకటి మనుషులు

రాత్రి రెండు గంటలయ్యింది. నల్లటి ఆకాశంలో మిణుకు మిణుకు నక్షత్రాలు చంద్రుని తొలకరి వెన్నెలతో పోటి పడుతున్నాయి. సెకండ్‌షో వదిలారు. సెకండ్‌షో చూసి వచ్చిన జనాలు గబగబా ఇళ్ళకు చేరుకున్నారు. పగలంతా రణగొణ ధ్వనులతో క్రిక్కిరిసిన వాతావరణం నడిరేయి సేద తీర్చుకునేంత ప్రశాంతత వ్యాపించింది. అర గంట గడిచింది. ఎక్కడి జనం అప్పుడప్పుడే నిద్రలోకి జారుకొంటున్నారు. నగరమంతా విశ్రాంతి తీసుకొంటున్నట్టు సూది పడితే వినగలిగేంతటి నిశబ్ద నీరవం ఆవరించింది. గ్రీష్మ తాపాన్ని నిరసిస్తూ చిటారు కొమ్మలు సహితం మౌనగీతం ఆలపిస్తున్నాయి. ఎండా కాలం అవటం వేత ఆరుబయట అరుగులపై శయనిస్తున్నారు. కొందరు డాబాల మీద ఓపన్ ప్లేస్‌లో పవళిస్తున్నారు. పగలు ఎండ తీవ్రతకు బడలికతో వడలిపోయిన శరీరాల మీద చల్లగాలి సోకినప్పుడు చలవను ఆహ్వానిస్తూ ఆదమరచి కప్పుకున్న బట్టలు అస్తవ్యస్తంగా వున్నాయి.

జనార్ధన్ గాఢనిద్రలో వున్నాడు. అతని భార్య విద్యుల్లత పక్కలో వుంది. అతనికి త్రాగుడు అలవాటుంది. తనెంత త్రాగిన గాని పక్కలో భార్య లేకపోతే నిద్రపట్టదు.

జనార్ధన్‌కు తండ్రి యిచ్చిన ఇరవై ఎకరాల ఆస్తి జీవనాధారం. అతను ఏ పనిపాట చేయడు. ఎరుగడు కూడా. ప్రాభవములకల రాజు. మధ్యానికి బానిసయ్యాడు కాని ఆస్తి హారతిలా కరుగుతూ అయిపోవచ్చింది. భార్య విద్యుల్లత అణుకువ అభిమానం గలది. రాత్రియితేనే భర్త తూలుతూ ఇంటికి చేరగానే తన భుజాన్ని ఆసరా వేసి పడుకోబెట్టేది. బట్టలు తీసి తనే బట్టలు మార్చేది. సేవలు చేసేది., తాగుబోతులకు మంచి భార్యలు దొరుకుతారు. మంచి వాళ్ళకు గయ్యాళి భార్యలు దొరుకుతారనడానికి ఇంత కంటే రుజువు ఏం కావాలి. ఆమె మెడ మీదుగా అతని కుడిచేయి— తొడలమీద మోకాళ్ళేసి పడుకున్నాడు.

ఆమె పైట స్థానభ్రంశం చెంది తెల్లటి జాకెట్టుపై ఎత్తులు మంచుకొండల్లా పున్నమి వెన్నెలతో పోటీ పడుతున్నాయి. చెమట అలుముకున్న ముఖం నీట మునిచిన ఎర్రి కలువలా వుంది. చీర లంగాతో సహా మోకాలిదాక లేచి వుంటంతో కాళ్ళు అరటిబోదెల్లా తేట తెల్లగా నోరూరించేలా స్ఫురిస్తుంది. అలా మోకాలు ఎంత సేపట్నుంచి బరువు వేసి వుంచాడో జనార్ధన్‌కు తెలియదు. ఆమె అతని అసౌకర్యానికి ఇబ్బంది కలిగినట్టు 'ఉష్' అంటూ ప్రక్కకు తోసేసింది. ఆ డైవర్షన్‌లో ఆమెకు మెలకువ వచ్చింది. ఆ మెలకువలో మల్లెపందిరి నీడ. లాన్‌లో వేసిన చెట్టు తీగెలు ప్రాకి మేడపైన పందిరిని వ్యాపించింది. సాధారణంగా తెల్లటి వెన్నెల్లో నల్లటి నీడ కనబడితే అదేదో దయ్యమో! భూతమో! అని భ్రమపడ్డం జరుగుతుంది. అలవాటు పడిన విద్యుల్లత మల్లె పందిరి గురించి పట్టించుకోలేదు. కాని ఎవరో మనిషి తాలూకూ నీడ అస్పష్టంగా కన్పిస్తుంది. ఇది కల! వాస్తవమా!! అని నిర్ధారించుకోవడానికి కాసేపు పట్టింది. ఆ మనిషెవరు? దయ్య మా! భూతమా!! ప్రేత పిశాచమా!! మొదట విద్యుల్లతకు సందేహమొచ్చినా పక్కలో భర్త వుండగా ధైర్యాన్ని కూడగట్టుకొని గట్టిగా కళ్ళు మూసుకుంది. నెమ్మదిగా తెల్సుకుంది. అతను మనిషేనని. కనురెప్పలు తెరిచేసరికి అతను ఎదుట నిల్చి వున్నాడు. వారం క్రితం పూల బజార్ సెంటర్లో అల్లరి చేసి వెంటపడి, నానా హంగామా చేశాడు. అతని బారినుండి తప్పించుకోవడానికి అమ్మవారి గుడిలోకెళ్ళి గంటసేపయినా బయటికి రా లేదు. ఆ సమయంలో గుడిలోపలి కెళ్ళడానికి అతను పోతుండగా ఆ సమయంలో పురు షులు ప్రవేశించరాదని అర్చకులు లోనికెళ్ళడానికి అనుమతించలేదు. గుడి బయట కాపలా కాస్తున్నాడు. తను బయటికి రాగానే మిల్టరీ జవానులా ఎలర్ట్ అయ్యాడు.

'ఏయ్! నిన్నే!' అసభ్యంగా పిలిచాడు విద్యుల్లతను. తను వులకలేదు. పలకలేదు.

కొంగు లాగాడు. అంత ట్రాఫిక్ వున్నా అతను భయపడలేదంటే కరుకు ప్రవృత్తి అతనిది. గుప్పు గుప్పున బీడి దమ్ములాగి రైలింజన్‌లా పొగ వదిలాడు. తనపై మిల్క్ బూతుకు ఆనుకొని వున్న ట్రాఫిక్ పోలీసు ఎరిగి ఎరగనట్టు వుండి రాంగ్ రూట్‌లో వచ్చిన సైక్లిస్టు నుండి ఐదు రూపాయలు ఇస్తాను అంటే పది రూపాయలు డిమాండ్ చేస్తున్నాడు. వదలటం లేదు.

విద్యుల్లత పరిస్థితి గమనించినా రాబడి గురించి ఆలోచిస్తున్నాడు. అతని పేరు రాందాస్. కమ్యూనిజం సోషలిజం కాని రౌడీయిజం అతని ప్రవృత్తి. దారినబోయే అందమైన అమ్మాయిల వెంటబడి లొంగదీసుకోవడం హాబీ.

అతని అసభ్య ప్రవర్తనకు నొచ్చుకోలేదు. చేతికి పని కల్పించటంతో గూబ గుయ్‌మని పగలు నక్షత్రాలు దర్శనమిచ్చాయి. రోడ్డున బోయే జనం వింతగా చూశారు. అతని ముఖం రౌద్రమయింది. కళ్ళు ఎరుపెక్కాయి చెంపతోపాటు.


రాందాసు పగబట్టినట్టున్నాడు. సరాసరి తన దగ్గరికొచ్చాడు. భర్తను నిద్ర లేపాలని ప్రయత్నం చేయబోయింది. భర్త లేవనేలేదు. రాందాసుకు మరింత అవకాశం దొరికినట్టయి చేతిలో బటన్ నైఫ్ ప్రత్యక్షమైంది. విద్యుల్లత గుండె అదుపులేకుండా కొట్టుకొంటుంది. క్షణ క్షణానికి ఏమౌతుందోనని భయంగా భర్తను అల్లుకొంది. అతను మెడపై కత్తి వుంచి 'అరవడానికి ప్రయత్నించావా మెడ తెగిపోతుంది. నేను చెప్పినట్లు చెయ్. లేదా మీ

## సయ్యద్ జహీర్ అహ్మద్

యిద్దరి శవాలు మిగులుతాయి జా(గత్త' మెల్లగా ఎవరికి వినిపించలేనంతగా వున్నా కటువుగా హెచ్చరిస్తున్నాయి. అతని మాటలు 'ఊ... నడు...' ఆజ్ఞాపించాడు.

విద్యుల్లత లేచి భయంగా అతనికేసి చూసింది. భర్తవైపు చూసింది. భర్త గాఢ ని(దలో గురకలు పెడుతూ ఈ లోకాన్ని మరిచిపోయి వున్నాడు. అతని ఆజ్ఞ శిరసా వహించకపోతే తమ (బతుకులు తెల్లారిపోయి నట్టే మెడను తాకిన కత్తి తీయలేదు. జడపట్టి లాగుతూ హింసిస్తున్నాడు. ఆ నొప్పిని భరించలేక అతని ఆజ్ఞను పాటించాలనే ఉద్దేశ్యంతో. ఆమె ముందు— అతను వెనుక దారి తీస్తూ నడుస్తున్నారు. తీరా బాల్కనీలోకి వచ్చేశారు.

ఆమె యిష్టం లేకుండా ఆమె (ప్రమేయం లేకుండా వంటిపైకి దుస్తుల్ని బరాబరా లాగేసి లిప్తపాటులో వివ(స్త్రను చేశాడు. ఆమె కంట శోకమయమైన కన్నీటిబొట్లు రాల్తున్నాయి. వెక్కి వెక్కి ఏడుస్తుంది. ఈ ఏడుపు గొంతుదాటి బయటికి వస్తే చంపేస్తాడని భయం. బలవంతాన అతని రాక్షస కౌగిలిలో యిమిడిపోయింది. పెదాలకు దొరికిన సున్నిత మైన భాగాల్ని కసిగా కొరుకుతున్నాడు. అంతవరకు నిశ్శబ్దంగా భయంతో సహకరించిన విద్యుల్లత (ప్రతిఘటిస్తోంది. అతని కబంద హస్తాలనుండి తప్పించుకోడానికి అనేక విధాలుగా (ప్రయత్నాలు చేస్తుంది విద్యుల్లత. అతను పట్టు వదల్లేదు. ఆమె వెనక్కి జరుగుతూంటే అతను పులిలా ముందుకు లంఘించడంతో గోడకు చేరువైంది. ఇక కదలడానికి సాధ్యం కాలేదు. జింక పిల్లలా భయ విహ్వలంగా పులి నోటికి అందింది. అతని బాహు బంధనాల ముందు విద్యుల్లత శక్తి



చాలలేదు. శరీరాన్ని పట్టి కుదిపేస్తున్నాడు. అయిపోయింది. ఐదు నిమిషాల ద్వంద యుద్ధంలో అతనే గెలిచాడు. గట్టునపడ్డ చేపపిల్లలా గిలగిల కొట్టుకొని సొమ్మసిల్లిపోయింది. మగసత్వాన్ని కుబుసం విడిచిన నాగుపాము లాగ బుసకొడుతూ దర్జాగా వెళ్ళిపోయాడు. అతను వెళ్ళిపోయిన పదిహేను నిముషాలకు తేరుకుని భోరున యేడ్చేసింది. కుప్పలాపడి వున్న చీరను, చిరిగిపోయిన జాకెట్టును చూసి— వంటి పైని పంటిగాట్లను చూసి బాధగా మూలిగింది. వళ్ళంతా గాట్లతో పచ్చి ముళ్ళయ్యింది. చీర కట్టుకుని, వేరే జాకెట్టు వేసుకొని రొప్పుతూ భర్తను సమీపించింది. కాని భర్త మంచం మీద లేదు.

భర్త తనని చూశాడా? ఒకవేళ చూసి వుంటే సంసారబంధం తెగిపోయినట్టే. తన జీవితం కుక్క చింపిన విస్తరి అయింది. తన (బతుకు వేశ్యకంటే అధ్వానమయ్యింది. భర్త వుండగా వేరొకనితో వ్యభిచారం సాగిస్తుందని వేలెత్తి చూపుతుంది సమాజం. జనార్దన్ కోర్టులు తగాదాలు, విడాకులు ఆ తరువాత తన్ను వదిలెయ్యడం సహజం. అందమైన ఆడదాన్ని చెడుగా చెప్పటం కంటే కాస్త బురదచల్లి రాళ్ళు రువ్వి ఆనందించటం సమాజ ధృక్పథం. తను (బతికి బట్టకట్టడం కంటే చావే నయం అనుకొంది. మెల్లగా దారి తీసింది కె.సి. కెనాల్ కు.

ఈదేశ సం(ప్రదాయ సంస్కృతిపట్ల ఆడదాన్నికున్నంత గౌరవ మర్యాదలన్ని కేవలం ఆడదాని మానం. అంటే శీలవతి కిచ్చే గౌరవం మగాణ్ణించే అనటం పొరపాటు. సమాజం నిర్ణయించిన కట్టుబాటు. శీలం కోల్పోయిన ఆడదాని జీవితం పగిలిపోయిన అద్దాల సౌధమని చెప్పటం నిర్వచనీయం. శీలం కోల్పోయిన ఆడది అందులో ఈ దేశపు

ఆడదాని చరిత్రకు ముగింపు చావు. చావాలను కున్నా ఎంత ధైర్యం లేనిది చావుకు సిద్ధం కాదు. ఆత్మహత్య పిరికివాళ్ళ లక్షణం అని చెబుతారే కాని గుండె ధైర్యంలేని వాళ్ళు ఆత్మహత్యకు పూనుకోరు.

జాముకోడి కూసింది. గూర్ఖా కర్రి శబ్దం. బీట్ కానిస్టేబుల్ విజిల్ వేసిన శబ్దం స్పష్టంగా వినబడుతున్నాయి. దూరాన అడుగుల చప్పుడు బహుశ దొంగలు 'పహరా హుషార్' అయినట్టున్నారు. విద్యుల్లతను ఎవరైన వెంబడిస్తున్నారో ఖచ్చితంగా ఆమె గ్రహించలేదు.

'ఏయ్ ఎవ్రడా అక్కడ?' బీట్ కానిస్టేబుల్ హూంకరింపుకు అడుగుల చప్పుడు ఆగిపోయింది. తను కూడా మూడు షాపుల మూలలో చీకట్లో కనబడకుండా నిలబడింది. కానిస్టేబుల్ కంటబడితే లేనిపోని వ్యవహారం. ఈ కాలంలో ఎవరు మంచివాళ్ళో ఎవరు చెడ్డవాళ్ళు చెప్పటం కష్టం. అందులో అర్ధరాత్రి ఆడపడుచు ఒంటరిగా కనిపిస్తే కామవాంఛ' తీర్చుకుంటాడే తప్ప, ఆదరించడం జరగదు.

బీట్ కానిస్టేబుల్ విజిలేస్కుంటూ వెళ్ళిపోయాడు. విద్యుల్లత తన గమనాన్ని అనుసరించింది. మళ్ళీ కాసేపటికి అడుగుల చప్పుడు ధ్వనించింది. ఈసారి ఆ ధ్వని కర్ణపుటాల్ని తాకలేదు. సరాసరి కె.సి.కెనాల్ దగ్గరికొచ్చేసింది. హృదయంలో స్తబ్ధత పేరుకుంది. కళ్ళల్లో నిర్లిప్తత చోటు చేసుకుంది. తిరిగి లిప్తపాటులో ఆమె కళ్ళు అశ్రువులు రాల్చిన బిందువులు కె.సి. కెనాల్ లో కలిసిపోయాయి. ఒక్కసారి గట్టిగా ఊపిరి తీసుకొని బాధగా కళ్ళు మూసేసి 'హే! భగవంతుడా! మలినమైన ఈ దేహాన్ని ఇంతటితో చాలిస్తున్నాను. నన్ను నన్నుగానే నీ సన్నిధికి చేర్చు' అనుకొని దూకబోయింది. వెంటనే ఒక బలిష్టమైన చేయి ఆమెను ఒడిసి పట్టుకుంది. భయంకరంగా కేకలు వేసింది.

'ప్లీజ్ నన్నొదులు. నన్ను చావనీయ్' వెక్కుతోంది. చేయిపట్టు మెల్లగా సడలింది. కాని చేతి స్పర్శ అనిర్వచనీయమైన అద్వితీయమైన తనకు అలవాటైన స్పర్శ.

'ఎందుకు విదూ! ఆత్మహత్యకు పాల్పడతావ్' పలికిన ఆ కంఠం జనార్దన్‌దని తెలుసుకోవడానికి ఆలస్యం కాలేదు. విరిగిపోయిన గాలిపటంలా రెపరెపలాడినట్టు చలించిపోయింది. పసిపిల్లలా యేడ్చేసింది. భర్త పాదాల చేరగిలబడింది. హిస్టీరిక్‌గా ప్రవర్తించింది.

ఆమె ప్రవర్తనకు విస్తుపోతూ— ప్రేమగా వీపు నిమురుతూ తలను గుండెకు చేర్చుకొని సముదాయిస్తున్నాడు.

'యింటికి పోదాం పదం' విద్యుల్లత పలకలేదు. యిద్దరి మధ్య నిశ్శబ్దం విలయతాండవం చేసింది కాసేపు.

'అవును. ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరమేమొచ్చింది?' ఆ ప్రశ్నకు సమాధానం తనకు దొరకదు. మళ్ళీ కల్పించుకొని

'వాడు నయానభయాన కత్తులు చూపెట్టి నిన్ను రేప్ చేశాడు. ఓ.కే. అతడు రేప్ చేసిన విషయం భర్తకు తెల్సిపోయిందా? అయితే తన బ్రతుకు బుగ్గిపాలు. యిలాంటి విషయాలు తెల్సి తెలియక చెవినబడితే మామూలు మగాడు కూడా అనుమానంతో భార్యను వెలివేస్తాడు.

శ్రీరామచంద్రుడు అంతటి గొప్పవాడు. భగవత్ స్వరూపుడు సహితం తన భార్య సీతాదేవి శీలాన్ని శంకించాడు. అగ్నిప్రవేశం కావించాడు.

తనెంత! ఆఫ్ట్రాల్ కలియుగంలో సామాన్య ఆడది. శూన్యంలోకి చూస్తున్న విద్యుల్లతను—

'ఏమిటి' ఆలోచిస్తున్నావు. నీవు ఆత్మహత్య చేసుకుంటే ఒరిగిందేమిటే? నీ చావుకు కారణాలు ఏమి? నీ ఆత్మహత్యకు కారకులు ఎవరు? పోలీసు ఇన్వెస్టిగేషన్ మొదలవుతుంది. పోస్ట్ మార్టంలో నీ శరీరం మీద ఏర్పడ్డ గాట్లను ట్రేస్ చేసి రేప్ అయినట్లు సర్టిఫై చేస్తారు. లోకం కోడై కూస్తుంది. ఏ న్యూస్ పేపర్ చూసినా నీ కేసు అందంగా పబ్లిష్ అయి వుంటుంది. నీతోపాటు ఫలానా జనార్దన్ భార్య అట. రేప్ అయిందట. ప్రతి ఒక్కరి నోట రావటం— నేను విని భరించలేను. బ్రతికివున్న నేను సభ్య సమాజంలో తలెత్తుకు తిరగలేని హీన పరిస్థితి ఏర్పడుతుంది. అప్పుడు నేను కుళ్ళి కుళ్ళి జీవితాంతం నరకయాతన అనుభవించాల్సి వస్తుంది. జరిగిందేదో పీడకల అని మరిచిపో! పద. లే.' భార్య పాదివి పట్టుకొని నడక సాగించాడు వెలిసిపోతున్న వెన్నెల మార్గంలో.

భర్త జనార్దన్ చెప్పే మాటల్నిబట్టి ఎంత జీవితసత్యం దాగివుందో కాని అతని అసమర్థత కొట్టొచ్చినట్టు స్ఫురిస్తుంది. బలహీనుడు బలవంతుడి మాటకు తల ఒగ్గినట్టు కన్పిస్తుంది. భర్తది విశాల హృదయమా? తన స్థానంలో ఇంకో స్త్రీ శీలం పోగొట్టుకొని వుంటే ఇంకో భర్తయితే తక్షణమే కాల్చి భస్మం చేసేవాడు. అతనెందుకలా చేయలేదు. పైగా ఆత్మహత్య చేసుకొంటుండగా రక్షించి జీవితాన్ని రాజీపడుతున్నాడు. ఈ విషయం తన గ్రిప్‌లో వుంచుకొని యావజ్జీవితం 'శాడిస్టు'లా ప్రవర్తిస్తాడా? ఏమో మగాడు తలదాపున పాము పడగ, నీడ యిచ్చినంత సేపు నీడనిచ్చి కాటేసేరకం. కాని భర్త మునుపటిలాగే ప్రేమాభిమానాలు కలిగి వుంటాడా?

విద్యుల్లత మనసులో మెదిలే కొన్ని ప్రశ్నలకు సమాధానం అంతుచిక్కలేదు. సమాధానం దొరికితే తను ఆడది కాదు. తన భర్త అసలు సిసలైన మగాడే కాదు.

తెల్లారింది. నీహారిక రేఖ తొలగి ఉషోదయమైంది.

● ● ● ● ● ●

గడచిన రాత్రి విద్యుల్లతను రేప్ చేస్తుండగా కళ్ళారా చూడలేక అడ్డగించి ఎదిరిద్దామనే సరికి అంత సర్వనాశనమైంది. భూకంపం వచ్చి కూరుకుపోయినట్టు భ్రాంతి కలిగింది జనార్దన్‌కి. తక్షణం రాందాస్ యింటి తలుపు తట్టాడు. ముందు జాగ్రత్తగా బయటి వరండాలో మెయిన్ స్విచ్ ఆఫ్ చేశాడు. రాందాసు భార్య నిద్ర ధ్యాసలో తలుపు తెరిచిందే పొరపాటు. తక్షణం ఆమె నోటికి బట్ట కట్టేసి అరవకుండా ఏర్పాటు చేసి ఒకటికి రెండు మూడుసార్లు రేప్ చేసిన విషయం అటు రాందాసుకుగాని, విద్యుల్లతకు తెలియదు. ●

**గవర్నమెంట్ హాస్పటల్**

గవర్నమెంట్ హాస్పటల్‌లో రోగి డాక్టరుతో.

"డాక్టరుగారండీ! ఇప్పుడు మీరు వ్రాసిచ్చిన మందులు ఆ ఎదురుగావున్న మెడికల్ షాపులో దొరుకుతాయా" అడిగాడు.

"దొరుకుతాయయ్యా! మాకు శాంక్షన్ అయిన మందులు మేము వాళ్ళకే కదా అమ్మేది" అని చాలిక్కారుచుకున్నాడు డాక్టర్.

— తూనుగుంట్ల శ్రీనివాసరావు,